
# రాగింగ్



# 'పేరు చెప్పని అమ్మాయి'

గురుబ్రహ్మం కొత్తగా రంగరాయ మెడికల్ కాలేజీలోకి అడుగుపెట్టాడు. సీనియర్ మెడికో గుర్నాధం అతని ఫ్రెండ్స్‌తో కాలేజి కేంపస్‌లో చెట్టుక్రిందవున్న అరుగుమీద కూర్చొన్నాడు. కొత్తగా చేరిన స్టూడెంట్స్‌ని అందరిలోనూ ఎక్కువగా ఏడ్పించేది గుర్నాధమే! చాలా దూరంనించే గురుబ్రహ్మం గుర్నాధం వాళ్ల గ్రూప్ నంతటినీ చూసి గతుక్కుమన్నాడు. అందుకే వాళ్లని చూడనట్టుగా వెళ్ళిపోబోతుంటే గుర్నాధం చూడనే చూశాడు. చప్పట్లుకొట్టి మరీ పిలిచేడు. గురుబ్రహ్మంకి అతని దగ్గరకి వెళ్లక తప్పలేదు.

"చూడు నీ పేరు" గుర్నాధం అడిగేడు.

"గురుబ్రహ్మం అండి"

"ఆ..చూడు బ్రహ్మం..అదిగో అక్కడ చెట్టుకింద ఒకమ్మాయి పుస్తకం పట్టుకుని సినిమా హీరోయిన్‌లా నించొంది. నువ్వెళ్లి ఆ అమ్మాయి పేరు అడిగిరా" అని పరిచయంలేని గుర్నాధం కమేండింగ్‌గా గురుబ్రహ్మంని అడగడంతో, 'ఇదేరా బాబూ రాగింగ్' తనకీ మొదలైంది అనుకుంటూ, అలా చెప్పినట్టు చెయ్యకపోతే ఇంకా ఎక్కువ పరీక్షలు పెడతారని అంతకుముందే తెల్సుకుని ఉండటంవల్ల అతనికేం సమాధానం చెప్పలేక

"అలాగే సరే" అంటూ ఆ అమ్మాయి దగ్గరికెళ్లేడు గురుబ్రహ్మం.

"ఎక్స్‌క్యూజ్‌మి మేడమ్...మీ పేరండి" లోలోపల భయపడుతూనే పైకి మాత్రం పళ్లు యికిలిస్తున్నట్లుగా అడిగేడు ఆ అమ్మాయిని. అతనలా అడగంగానే అతను నవ్వుతున్నా కూడా, అతని వాలకాన్ని బట్టి, బిడియాన్ని బట్టి లోపల భయపడుతున్నాడని ముందే గ్రహించి చుట్టూ పరికించి చూసింది. 'ఎవరు పంపించి ఉంటారా' అని. దూరానవున్న గుర్నాధం గ్రూప్ నవ్వుతూ కేరింతలు పెట్టడంతో ఆ అమ్మాయికి ఇతన్ని ఏడిపించటం కోసం గుర్నాధం పన్నాగమని అర్థమైపోయింది.

ఆ అమ్మాయి కూడా ఎంతోమంది జూనియర్ గర్ల్ స్టూడెంట్స్‌ని ఏడిపిస్తూనే వుంటుంది. దానికి కారణం కూడా ఆమెనూ ఎంతోమంది సీనియర్ స్టూడెంట్స్ ఆమె చేరిన కొత్తల్లో ఏడ్పించడం వల్లనేమో!

"నువ్వు జూనియర్‌వా.. ఊ..అర్థమైంది. చూడూ ఒక సీనియర్‌ని..అందులోను నాలాంటి అందమైన అమ్మాయిని అడగటానికి నీకెంత ధైర్యం.." రెండు చేతులు నడ్డిమీదపెట్టి మగరాయుడిలా ధీటుగా, ధీమాగా అడిగింది.

పాపం భయపడిపోయాడు గురుబ్రహ్మం. చెమటలు కూడా పట్టేశాయి.

"అబ్బే...నాకలాంటి ఉద్దేశం లేదండి" దాదాపు ఏడుస్తూన్నట్టుగానే అన్నాడు గురుబ్రహ్మం.

నాగులకొండ శోభానవకాంత్

"ఊ అలారా దారికి..ఒక సీనియర్‌ని అడిగే పద్ధతేనా ఇది..అసలు నువ్వెంత.."

మాటలు ఆపుతూ స్టైల్‌గా గుర్నాధం వాళ్లవంక చూస్తోంటే ఆమెపై గురుబ్రహ్మంకి కోపం, దూరం నుంచి నవ్వుతూ కేకలు పెడుతోన్న గుర్నాధం వాళ్లపై కసి పెరిగాయి. కాని గురుబ్రహ్మంకి ఏమీ చెయ్యలేని స్థితి. ఒక్క గురుబ్రహ్మంకే కాదు.. ఆ పరిస్థితిలో కొత్తగా చేరిన ఏ మెడికల్ స్టూడెంటయినా ఆ పరిస్థితికి బలికావల్సిందే!

ఆ అమ్మాయి మాటల్ని కొనసాగించింది. మూగవాడిలా వినసాగేడు.

"ఆ ఉద్దేశం లేదంటున్నావ్..మరి ఇంకే ఉద్దేశంతో నాపేరు అడిగేవ్". లోలోపలే పొంగుకొస్తోన్న నవ్వుని కనపర్చకుండా దూరంనించి అల్లర్లు చేస్తోన్న గుర్నాధం వాళ్లనిచూపి, గురుబ్రహ్మంని సీరియస్‌గా అడిగింది.

"నాకు..నేను...నేనుకాదండి.. వా..వాళ్లడగమన్నారండి" భయపడుతూ చెప్పేడు గురుబ్రహ్మం.



మానవానుబంధ వృద్ధి చరిత్రయే స్వాతంత్ర్య ప్రగతి చరిత్ర
రవీంద్రనాథ్ టాగోర్, మానవుని మతం, 1931

"ఎవరు వాళ్ళు" ఆ విషయం తెలిసే రెట్టిస్తూ అంది ఆ అమ్మాయి గట్టిగా.

"వాళ్ళండి" వేలితో గుర్నాథం వాళ్ళని చూపేడు. గుర్నాథం వాళ్ళ కొడతామని అన్నట్టుగా గురుబ్రహ్మాన్ని చూసి బెదిరించేరు.

"ఆహా..అయితే ఏనిటన్నావు"..సీరియస్‌గా అందా అమ్మాయి.

"పె. పె. పె పేరండి" తడబడుతూ అన్నాడు గురుబ్రహ్మం.

"ఏంటి..పె. పె. పె. పే ఆ..పేరు అడగడం కూడా తెలీదా?"

ఆమె తను ఒక మగాడు అనికూడా లెక్కచెయ్యకుండా అడగటంతో గుర్నాథం వాళ్ళవైపు చూసాడు. పేరు తెల్సుకోని వాళ్ళకి చెప్పకపోతే వాళ్ళతో చిక్కు. పేరు అడుగుతుంటే ఈమెతో చిక్కు. అంతా చిక్కులమయంగా ఉండటంతో చికాకు కల్గిన వాడైనప్పటికి ఆ కేంపస్‌లో గత్యంతరంలేని వాడే గనుక, తన బాధ్యత అవసరం, అగత్యమూ ఏడ్చింది గనుక బ్రూమాన్పడి పోయాడు.

"మీ...పే...రే...మి...టం...డి"

అడగలేక అడగలేక అడిగాడు.

"మెడిసిన్ చదవాలని వచ్చేన్..పేరు అడగడం కూడా తెలీదా" మళ్లీ ఆమె ప్రశ్నించడంతో ఇదెక్కడి గొడవరా బాబూ అనుకుంటూ

"తెలీదండి" అన్నాడు బిక్కమొహం పెడ్తూనే.

"అయితే వాళ్ళనే అడిగిరా..ఎలా అడగాలో చెబుతారు"

ఆమె అడిగిన తీరుకి తన నోటికి వచ్చినట్టు కసితీరా ఆమెని మనసులో తిట్టుకున్నాడు.

'చెబితే నీసొమ్మేం పోయిందే' అనికూడా అనుకుని ఆమెని తిట్టుకున్నాడు.

ఏడుపుకళ్లతో మళ్లా గుర్నాథం దగ్గరకి వెళ్లి ఆమె అన్న విషయం విన్నవించాడు. వాళ్లంతా పకపకా నవ్వుతూ గురుబ్రహ్మం చుట్టూ తిరిగి గంతులు వేశారు. కేకలు వేశారు. అతనికి అలా జరగాలి జరుగుతుందీ అని ముందే తెలుసును కాబట్టే!

ఈలోగా ఆ అమ్మాయి దగ్గరికి ఇంకో నలుగురు అమ్మాయిలు వచ్చారు. వాళ్లని చూస్తూ,

'వాళ్ల మొహాలకి తెల్లకోట్లు, స్టెతస్కోపులూ



" నీలాంటి తాడూ బొంగరం లేనివాడికి నా కుతుర్ని ఇవ్వనని మొన్ననే చెప్పాముగా, మళ్ళీ ఎందుకు న చ్చావు?' అడిగాడు విశ్వేశ్వరయ్య

"ఆ రెండూ ఇప్పుడు సంపాదించుకొచ్చానండి' చెప్పాడు విశ్వం

ఎందుకూ..పేడ ఇచ్చి పిడకలు వెయ్యమంటే సరి', ఇంకా తిట్టుకున్నాడు గురుబ్రహ్మం.

ఇంకా హెచ్చుస్థాయిలో ఆ అమ్మాయిలు పకపకలు యికయికలు విన్పించడంతో మతికాస్త పోయిందతనికి. ఆ అమ్మాయిల దగ్గరికి వెళ్లటానికి సందేహిస్తున్నాడు.

"ఏంటి బ్రహ్మం. పేరు అడిగిరమ్మంటే తెల్లమొహం వేస్తావే? ఏం వేళాకోళంగా వుందా!..అం టూ కోపంగా గురుబ్రహ్మం వీపుమీద తన రెండు చేతుల్నీ వేసి ముందుకు తోసాడు. ఆ తోపుడుకి అతను ముందుకి పడిపోయాడు. కళ్లంటా నీళ్లొచ్చాయి. అక్కడ ఇంకా ఎవరెవరో స్టూడెంట్సున్నా, ఆ అమ్మాయిల గ్రూప్, ఈ గుర్నాథం గ్రూప్, రెచ్చిపోయి పిచ్చెక్కి నవ్వుతోన్న వాళ్లెవరూ పట్టించుకోవటం లేదు.

అది శాడిజం అవాలో మరింకేం అవాలో కన్నీరు కారుస్తోన్న గురుబ్రహ్మానికి అర్థం కాలేదు.

"ఒరేయ్ ఏడ్పేస్తున్నాడురా...ఒదిలేయరా"

గుర్నాథం ఫ్రెండ్ విశ్వేశ్వరరావు దొంగనటన తో ఓదార్పుగా అన్నట్టు అన్నాడు గురుబ్రహ్మానికి విన్పించేట్టుగా కొంచెం హెచ్చు స్వరంతో విశ్వేశ్వరరావు సీరియస్‌గా అన్నాడేమో అనుకొని.

"ఏడ్చాడూ..ఏడ్వనివ్వరా" అన్నాడు గుర్నాథం నవ్వుని లోపల ఆపుకుంటూ పైకి కోపం ప్రకటిస్తూనే.

"పేరు కనుక్కొని రాలేని వాడిని వైద్యం ఏం చేస్తావోయ్".

"అడిగానండి..చెప్పలేదండి..ఎలా అడగాలో అడిగి రమ్మన్నారండి"..బిచ్చగాడి కంటే హీనంగా మొరపెట్టుకుంటున్నట్టుగా ఏడుస్తూ అన్నాడు గురుబ్రహ్మం గుర్నాథంతో.

"మరి చెప్పనే ఆ విషయం..సరే విను. ఈ విధంగా వెళ్లి అడుగు"

తలూపేడు గురుబ్రహ్మం. గుర్నాథం చెప్పసాగేడు.

"మైటి మైటి సీనియర్. అయామ్ బ్లడిబ్లడి జూనియర్" గుర్నాథం చెప్తుంటే మధ్యలోనే ఫ్రెండ్సు అంతా ఈలలు వేశారు.

"ఆగండ్రా" వాళ్లందర్నీ వారిస్తూ

"చెప్పు" అన్నాడు గురుబ్రహ్మంతో.

"మైటి మైటి సీనియర్ అయామ్ బ్లడి బ్లడి జూనియర్"

"ఊ..మే ఐనో యువర్ స్వీట్ బ్యూటీ నేమ్"

ఎక్కాలు చదువుకుంటున్న పిల్లాడిలా, పాఠం అప్పజెప్తున్న వాడిలా గుర్నాథం అన్నట్టే అన్నాడు.

"వెళ్లి అడిగిరా" ఆజ్ఞాపించేడు గుర్నాథం.

గురుబ్రహ్మం ఆ అమ్మాయి దగ్గరకెళ్లాడు. గుర్నాథం చెప్పినట్టే అంతమంది అమ్మాయిల గుంపు దగ్గరికి బిక్కచచ్చినట్టు వెళ్లి అడిగేడు.

పిచ్చోడ్ని చూసి నవ్వినట్టు ఆ అమ్మాయిలంతా చాలాసేపు నవ్వారు.

ఆ క్షణాన డాక్టరు కావాలని కోరుకున్నందుకు చాలా బాధపడ్డాడు గురుబ్రహ్మం.

సాటి వ్యక్తి ఏడుస్తుంటే సానుభూతి కలుగకపోగా సాంత్వనం లేకపోగా, హేళనలు!

అలా చాలాసేపు అతన్ని ఏడిపించిన తర్వాత

"మైనేమ్ ఈజ్" అంటూ ఆ అమ్మాయి తన పుస్తకం అట్టమీద వ్రాసివున్న పేరు చూపించింది.

'ఎంత పొగరు' మనసులోనే అనుకున్నాడు ఆమె పేరుని చదివిన తర్వాత.

అక్కడ్నుంచి గుర్నాథం వాళ్ల దగ్గరికి తిరిగొచ్చా డు గురుబ్రహ్మం. తనలో పౌరుషం చావలేదు గనక, చివరికి తెగించి తెగువగానే గుర్నాథం వాళ్లకి ఆ అమ్మాయి పేరు చెప్పేడు కానీ,

ఆ అమ్మాయి తనకి ఆమె పేరుని నోటితో చెప్పకుండా పుస్తకం మీద వ్రాసిన ఆమె పేరుని చూపి చదువుకోమన్నట్టుగా గుర్నాథం వాళ్లకి దూారంవించి తెలియలేదు కనుక బ్రతికి పోయాడు.

లేకుంటే ఎన్నిసార్లు ఆ అమ్మాయి చుట్టూ నీడచుట్టూ తిరిగేవాడో!

బానిస శృంఖలాలను భరిస్తూ బ్రతకవలసినంత తియ్యదనం జీవితంలో ఏముంది?

భగవంతుడా, ఇతరుల మాటేమో, నాకు మాత్రం స్వేచ్ఛనుప్రసాదించు లేదా మరణమైనా ప్రసాదించు.

పాట్రిక్ హెన్రీ,

వర్జీనియా కన్వెన్షన్‌లో ప్రసంగం 1775 మార్చి 23